MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

GHMC hmda Growing Global TS-bPASS

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 6 -7-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# చౌటుప్పల్ ప్రైవేట్ హాస్పిటల్స్‌లో
# కడుపుకోతల దందా



- ప్రైవేట్ హాస్పిటల్స్ లో సిజేరియన్‌ల దందా
- గ్రామాల నుండి వచ్చే గర్భిణీలే వారి టార్గెట్
- సాధారణ డెలివరీలకు అవకాశమున్నా శస్త్ర చికిత్సకే ప్రాధాన్యం
- ఆల్ట్రా, టీ.వీ.ఎస్ స్కానింగ్‌లకు 2000 నుండి 3000 వరకు వసూలు
- అవసరం లేకున్నా ప్రతి చిన్న రోగానికి టెస్టులు
- టెస్టుల పేరుతో వేలల్లో డబ్బులు వసూలు
- జేబులు గుల్ల చేసుకుంటున్న పేద ప్రజలు

**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:**

గ్రామాల నుండి వచ్చే గర్భిణీలను టార్గెట్ గా చేసుకొని వారిని భయభ్రాంతులకు గురిచేసి, సాధారణ కాన్పులకు అవకాశమున్నా... ఏదో ఒక సాకు చెబుతూ అందినకాడికి దండుకుంటున్నారన్న విమర్శలున్నాయి. ఒక్కో సీజేరియన్‌కు రూ. 60 వేల నుండి రూ. 80 వేల వరకు వసూలు చేస్తున్నారని బహిరంగంగానే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండలంలోని ప్రైవేట్ హాస్పిటల్స్ లో జరిగే ప్రసవాల్లో దాదాపు 90శాతం ప్రసవాలు సిజేరియన్ తరహావే ఉన్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. దీనితో మహిళలు దీర్ఘకాలిక అనారోగ్యాలకు గురవుతున్నట్లు వాపోతున్నారు. మండలంలో పదుల సంఖ్యలో

మిగతా 2లో

యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో ఉన్న ప్రైవేట్ హాస్పిటల్స్‌లో 'కడుపుకోత'ల దందా జోరుగా సాగుతుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి . పట్టణ కేంద్రంలోని కొన్ని ప్రైవేట్ హాస్పిటల్స్ యాజమాన్యాలు కాసుల కోసం కక్కుర్తిపడి సిజేరియన్‌లకు తెగబడుతున్నారనే ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వం ఎన్ని చర్యలు చేపట్టిన ప్రైవేటు వైద్యులు ఇవి తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. సాధారణ డెలివరీలకు అవకాశమున్నా శస్త్ర చికిత్సకే వైద్యులు ప్రాధాన్యం ఇస్తూ అమ్మకు కడుపుకోత మిగులుస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

## సర్కారీ పాఠశాల నుంచి కలెక్టరేట్ వరకు..
## ప్రభుత్వ ఉపాధ్యాయుడి కృషివల్లే నేను ఐఏఎస్ అయ్యాను

- విద్యతోనే విజయానికి మార్గం
- వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ
- విద్యా అభ్యున్నతిలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి
- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి :** నాగర్ కర్నూల్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల విద్యా ప్రమాణాల సమగ్రాభివృద్ధి దిశగా కట్టుదిట్టమైన కృషి చేయాలని విద్యా అధికారులు, ప్రధానోపాధ్యాయులను

3లో

## సైబర్ హ్యాక్ ...

- ఏపికే ఫైల్ లింక్ క్లిక్ చేస్తే.. ఖాతా ఖాళీ
- బ్యాంకుల పేరుతో ఫేక్ మెసేజ్‌లు.
- వాటిని టచ్ చేస్తే హ్యాకర్ల చేతుల్లోకి మన సెల్‌ఫోన్
- డేటాను తస్కరిస్తున్న కేటుగాళ్ళు
- బ్యాంకుల పేరుతో వాట్సాప్‌కు వచ్చే ఏ ఫైళ్లను నమ్మవద్దని బ్యాంకర్ల సూచన

9లో

# మణికొండ మున్సిపాలిటీలో 7.77 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభించిన ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్





**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తు కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులను చేపడుతున్నామని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. 18వ వార్డులో 42 లక్షలతో శివనగర్ కమ్యూనిటీహాల్‌ను ప్రారంభించారు. 9వ వార్డులోని అల్కాపూర్‌లోని పార్కు%-%1ను కోటి రూపాయలతో నిర్మిస్తున్న పనులను పర్యవేక్షించారు. వార్డు నెంబర్ 7లో 75 లక్షలతో స్పెక్ట్రమ్ విల్లాస్ వద్ద బాక్స్ కల్వర్ట్ నిర్మాణ పనులను ప్రారంభించారు. 4వ వార్డులోని వెంకటేశ్వర కాలనీలో 50 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. 6వ వార్డులోని అలిజాపూర్ రోడ్డులో సెంట్రల్ మీడియన్‌ను 50 లక్షలతో శంకుస్థాపన చేశారు. 17వ వార్డులోని 60 లక్షలతో నిర్మించి తిరుమలహిల్స్ పార్కును ప్రారంభించారు. 14వ వార్డులో 1.25 కోట్లతో నిర్మించిన శివాజీనగర్ కమ్యూనిటీహాల్‌ను ప్రారంభించారు. 13వ వార్డులో 2.75 కోట్లతో నిర్మించిన హెచ్ఎండబ్ల్యు ఎస్అండ్ఎస్‌బి కార్యాలయం సమీపంలో కమ్యూనిటీహాల్‌ను 2.75 కోట్లతో నిర్మించిన దానిని ప్రారంభించారు. మొత్తం 7.77 కోట్ల నిధులతో నిర్మించనున్న, నిర్మించిన పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో రాజీలేకుండా నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాల కల్పనే తమ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ప్రదీప్ కుమార్, మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్, మాజీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, అధ్యక్షులు జితేందర్, మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్లు, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు లక్ష్మి శ్రీ, ఏర్పుల కుమార్, మహమ్మద్ బషీర్, కిరణ్, శివగంగ, గంగాధర్, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.





శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జీ, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి



**గండిపేట్(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని భవానీ కాలనీలో అభివృద్ధి పనుల్లో భాగంగా శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జీ, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఫ్లోరింగ్, రోడ్డు అభివృద్ధి పనుల్లో ఎక్కడ నాణ్యత లోపాలు లేకుండా పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. నిర్ణీత సమయంలో పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు చక్రధర్, లక్ష్మణ్, రూపేష్, సత్యనారాయణ, శ్రీకాంత్‌రెడ్డి, బాలరాజ్, సురేష్‌ముదిరాజ్, వందనం, చంద్రకాంత్, నాగరాజు, హరికృష్ణ, సుగుణచంద్, లక్ష్మణ్, ఎన్ను శంకర్‌రెడ్డి, జీహెచ్ఎంసీ వర్క్ ఇన్‌స్పెక్టర్ రాహుల్, బస్తీ వాసులు పాల్గొన్నారు.


# చౌటుప్పల్ ప్రైవేట్ హాస్పిటల్స్‌లో 'కడుపుకోత'ల దందా

(మొదటి పేజీ తరువాయి)

ప్రైవేట్ నర్సింగ్ హోమ్‌లు ఉన్నాయి. సీటీస్కాన్ సెంటర్లు, ల్యాబ్‌లు, స్కానింగ్, ఎక్స్‌రే సెంటర్లు కలిపి 20 వరకు డయాగ్నోస్టిక్ సెంటర్లున్నాయి. చాలా ప్రైవేట్ నర్సింగ్‌హోంలలో మెడికల్ స్టోర్స్ ఉన్నాయి. వీటిని ఆయా హాస్పిటల్స్ ల యాజమాన్యాలే నడిపిస్తున్నాయి. మండలంలో చాలావరకు ప్రైవేట్ హాస్పిటల్స్ లో గ్రామీణ ప్రాంతాలతోపాటు పట్టణాల్లోని ఆర్ఎంపీ, పీఎంపీలు మధ్యవర్తులుగా పని చేస్తున్నారని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీరికి విపరీతమైన పబ్లిసిటీ చేస్తున్నారు. తమ దవాఖానకొస్తే అత్యాధునిక సేవలు అందిస్తామని నమ్మబలుకుతూ గర్భిణులకు ప్రతినెలా స్కానింగ్‌లు, పరీక్షలు నిర్వహిస్తూ చివరికి వారి ఆసుపత్రిలోనే ప్రసవం జరిగేటట్టు వ్యవహారం నడిపిస్తున్నట్లు ప్రసవానికి వస్తున్నా మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అవసరం లేకున్నా విచ్చలవిడిగా ఆపరేషన్లు..**

ప్రైవేట్ దవాఖానలకు వెళ్లిన గర్భిణులకు అవసరం లేకున్నా కాసులకు కక్కుర్తి పడి వైద్యులు గర్భిణీ స్త్రీలను భయభ్రాంతులకు గురిచేసి విచ్చలవిడిగా ఆపరేషన్లు చేస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. స్కానింగ్ తీయడం, బిడ్డ అడ్డం తిరిగిందని..రక్తం తక్కువగా ఉందని.. పేగులు మెడకు చుట్టుకున్నాయని, ఆపరేషన్ చేయకుంటే తల్లికి బిడ్డకు ప్రమాదం అని రకరకాల కారణాలు చెప్పి రోగులు, వారి బంధువులను భయభ్రాంతులకు గురి చేస్తూ డాక్టర్లు అందినకాడికి దండుకుంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రైవేట్ హాస్పిటల్స్ లో డెలివరీల ఆపరేషన్ల రేటు 90 శాతంగా ఉండగా.. సాధారణ కాన్పులు కేవలం 10 శాతమే. ప్రసవం కోసం ప్రైవేట్ దవాఖానలకెళ్తే బిల్లుల మోత మోగుతున్నది.



ఆపరేషన్ అయితే.. ఇన్వెస్టిగేషన్ పేరుతో రూ. 5 వేలు, మత్తు మందు వైద్యుడి పేరుతో రూ.4 వేల నుండి రూ.6 వేల వరకు, ఆపరేషన్ మెడిసిన్ పేరిట రూ.4 వేల నుండి రూ.5 వేల వరకు వసూలు చేస్తున్నారు. ఇక హాస్పిటల్ నుండి తల్లీబిడ్డ బయటికొచ్చే రోజు వరకు బెడ్‌చార్జి, రూమ్ సర్వీస్, సర్వీస్ చార్జీలు, హాస్పిటల్ మెయింటెనెన్స్, పవర్‌బిల్ అన్నీ కలిపి రూ.60 వేల నుండి రూ.80 వేలు సమర్పించుకోవాల్సిందే. ప్రైవేట్ హాస్పిటల్స్ లో సాధారణ ప్రసవాల శాతం చాలా తక్కువగా ఉన్నప్పటికీ బిల్లుల వసూలు మాత్రం తగ్గడం లేదు. సాధారణ ప్రసవం అయ్యే గర్భిణులకు ఇన్వెస్టిగేషన్ పేరుతో రూ.3వేలు, మెడిసిన్ చార్జీలు రూ.3వేలు, ఇతరత్రా ఖర్చులు రూ.5వేలు, మెయింటెనెన్స్, రూమ్ సర్వీసు, బెడ్‌చార్జి, ఇతర ఖర్చులు కలుపుకొని సుమారు రూ.30వేలు బిల్లు చెల్లించాల్సిందే. దీంతో ఎంత దోపిడీ జరుగుతున్నదో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా జిల్లా వైద్య అధికారులు స్పందించి చౌటుప్పల్ లోని ప్రైవేట్ హాస్పిటల్స్ పై చర్యలు తీసుకొని ప్రైవేట్ హాస్పిటల్స్ లో జరిగే ఆగడాలను అరికట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# అనుమతి లేకుండా ఆక్సిజన్ ఇచ్చే భారీ వృక్షాలు నరికి వేత

**వడ్డేపల్లి నుండి రేండ్ల గూడ వరకు ఇదే తంతు**

హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూలై 05: ఎలాంటి అనుమతులు అనుమతి లేకుండా ఆక్సిజన్ ఇచ్చే భారీ వృక్షాలు నరికి వేస్తున్నారు విద్యుత్ అధికారులు. ఒక ఫామ్ హౌస్ కి విద్యుత్ లైన్ వేయడానికి సుమారు 4 కిలోమీటర్లు రోడ్డు పొడవునా వడ్డేపల్లి నుండి రేండ్ల గూడ వరకు ఇదే తంతు చెట్లను నరుకుతున్నారు. ఒక్కరికి లాభం చెయ్యడానికి ఇంత పెద్ద చెట్లను ఎలా నరుకుతారని స్థానికులు మండి పడుతున్నారు. కరోన కాలంలో ఆక్సిజన్ దొరక క మనం ఎంత ఇబ్బంది పడ్డామో అందరికి తెలిసిందే. అప్పుడు ఈ చెట్ల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలు స్వచ్ఛ మైన గాలి, ఆక్సిజన్ పీల్చుకోవడం వల్ల ఎంతోఅంది బ్రతికి భయట పడ్డారు. అలాంటి ప్రాణ వాయువును ఇచ్చే చెట్ల ను ఎలా నరుకుతున్నారని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఆర్ అండ్ బి నుంచి గాని, అటవీశాఖ నుండి కానీ ఈ చెట్లను నరికెందుకు అనుమతులు పొందలేదని తెలుస్తుంది. ఇప్పటికైన చెట్లను నరుకడం ఆపక పోతే ప్రజల నుంచి తిరుగు బాటు తప్పదని హెచ్చరిస్తున్నారు.

# సర్కారీ పాఠశాల నుంచి కలెక్టరేట్ వరకు..

# ప్రభుత్వ ఉపాధ్యాయుడి కృషివల్లే నేను ఐఏఎస్ అయ్యాను

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశం మందిరంలో మండల విద్యాధికారులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, స్కూల్స్ ప్రిన్సిపల్, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల ప్రత్యేక అధికారులతో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మెరుగైన వసతులు, నాణ్యమైన భోజనం, గుణాత్మక విద్య, విద్యా ప్రమాణాల పెంపు,ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుండే తీసుకోవలసిన అంశాల వారిగా డిఇఓ రమేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ... విద్య అన్నింటి కంటే శక్తి వంతమైనది, గొప్పది, చాలా ముఖ్యమైనది.ఎంత ఎత్తుకు ఎదిగినా ఉపాధ్యాయులను మరువరు. తల్లిదండ్రుల వద్ద కన్నా విద్యార్థులు ఉపాధ్యాయుల వద్దే ఎకువ సమయం గడుపుతున్నారని, సమాజం అభివృద్ధి చెందాలంటే ఉపాధ్యాయ వృత్తిపై ఆధారపడింది" అని అందుకు నిదర్శనమే స్వయంగా నేనే అని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ చెప్పారు. నేను ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నాను పాఠశాలకు సరిగా వెళ్లే వాడిని కాదని ఒక ఉపాధ్యాయుడి కృషి చేయడం వల్లనే పాఠశాలకు క్రమంగా వెళ్లడం వల్లనే నేను ఇప్పుడు ఐఏఎస్ అధికారిగా అయ్యానని ఉపాధ్యాయుడిని నేను జీవితంలో ఇప్పటికీ మర్చిపోనని, ఉపాధ్యాయులందరూ ఆ విధంగా విద్యార్థుల అభ్యున్నతికి బాటలు వేసేలా నాణ్యమైన విద్యను అందించాలని కలెక్టర్, ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దేలా ప్రభుత్వ పాఠశాలలు ఉపాధ్యాయులు ఆ విధమైన కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు. ప్రతి పాఠశాలలో పదో తరగతిలో ఉత్తీర్ణులైన ప్రతి ఒక్క విద్యార్థి తప్పనిసరిగా ఇంటర్మీడియట్ లో నమోదు అయ్యేలా చూడాలని, అందుకు సంబంధించిన పూర్తి వివరాలను ప్రతి పాఠశాలలో ఉండాలని కలెక్టర్ ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. నాగర్ కర్నూల్ జిల్లాలో గత సంవత్సరం 10,507 మంది విద్యార్థులు 10వ తరగతి ఫలితాల్లో ప్రసాదించిన విద్యార్థులందరూ ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించేలా తప్పని సరిగా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. బడిబాట ద్వారా జిల్లాలో నూతనంగా నమోదుకు గుర్తించిన 12,912 మంది విద్యార్థులను తప్పనిసరిగా సోమవారం నాటికి యుడైయిస్ లో వారి పేర్లు నమోదు చేయాలని ఆదేశించారు. నాగర్ కర్నూల్ జిల్లాలో 23 పాఠశాలలను 5 సంవత్సరాల తర్వాత పునః ప్రారంభం చేయడం జరిగిందని,23 పాఠశాలలను కొనసాగించి, విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలని, జిల్లాలో ఉన్న 60 విద్యార్థులు నమోదు లేని పాఠశాలలను కూడా విద్యార్థులతో ప్రభుత్వ పాఠశాలలు పునః ప్రారంభం అయ్యేలా చూడాలని సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల సమగ్రాభివృద్ధి చెందే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో వాటర్ సౌకర్యం, కిచెన్ గార్డెన్, కిటికీలకు మెష్, ఫ్యాన్, లైట్లు మొదలగు కనీస సౌకర్యాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అన్ని పాఠశాలల్లో బాలికలకు తప్పనిసరిగా టాయిలెట్లు ఉండే విధంగా చర్య లు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలకు రెగ్యులర్‌గా గైర్హాజరయ్యే విద్యార్థుల ఇంటికి ఉపాధ్యాయులు వెళ్లి కారణాలు తెలుసు కోవాలని, పాఠశాలలకు పిల్లలను పంపేలా తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ చేయాలని అన్నారు. వంద శాతం హాజరు ఉన్న విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారికి బహుమతులు అందజేయాలని కలెక్టర్ తెలిపారు. స్థానికంగా ఉన్న ప్రముఖ వ్యక్తులతో పిల్లలను ప్రోత్సహించేలా తరగతులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్థులు చెడు మార్గాల వైపు మరలకుండా జాగ్రత్త వహించాలని, వారి కుటుంబంలో, సమాజంలో ఉండే దుష్ప్రభావం విద్యార్థులపై పడకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. గ్రామంలోని పాఠశాలల్లో క్రీడాపోటీలు నిర్వహించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో ఉండే గ్రౌండ్, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, ఇతర సౌకర్యాలు అందరికీ తెలిసేలా చేయాలన్నారు. పాఠశాలల్లో చదివే విద్యార్థుల కోసం జిల్లాలో ఉన్న పర్యాటక ప్రాంతాలు, నీటిపారుదల ప్రాజెక్టులు, మొదలగు విజ్ఞాన పర్యటనలు నిర్వహిం చేందుకు ప్రణాళికలు రూపొందిస్తే దానికి అవసరమైన సంపూర్ణ సహా యసహకారాలు అందిస్తామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రాథమిక స్థాయిలో కనీస విద్యాప్రమాణాలు అందించే దిశ గా చేపట్టిన తొలిమెట్టు కార్యక్రమం మంచి ఫలితాలు అందిస్తోందని, జిల్లాలోని ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రమాణాలు మెరుగుపరిచేందుకు మరింత విస్తృతంగా కృషి చేయాలని సూచించారు. వెనకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి వారికి పాఠ్యాంశాలు, తెలుగు, ఆంగ్లంలో చదవడం, రాయడం, బేసిక్స్, గణితం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక శ్రద్ధ వహించి బెస్ట్ టీఎల్ఎం ద్వారా బోధించాలని అన్నారు. తరగతి గదిలో వెనకబడిన ప్రతి విద్యార్థిని ఉపాధ్యాయులు ప్రత్యేకంగా గమనించాలని, సదరు విద్యార్థి ఏ విభాగంలో వెనుకబడి ఉన్నారు, దానిని అధిగమించ చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దృష్టిసారించాలని, విద్యార్థులు ప్రతి రోజు పాఠశాలకు వచ్చే విధంగా చూడాలని, ఉపాధ్యాయులు సకాలంలో పాఠశాలకు హాజరై విద్యార్థులకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలో చదవడం, రాయడంలో ఇబ్బందులు ఉన్న విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించి అవసరమైన శిక్షణ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులు వెనుకబడి ఉన్న పాఠ్యాంశాలపై లెర్నింగ్ వీడియోలను ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు అందించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదివే విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి,సకాలంలో తరగతులు పూర్తి చేయాలన్నారు. ఈ విద్యా సంవత్సరం పదవ తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, 10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్, నోడల్ అధికారి కురుమయ్య, జిల్లా విద్యా శాఖ సెక్టోరియల్ అధికారులు నూరుద్దీన్, శోభారాణి, మురళీధర్ రెడ్డి, నరసింహులు, పర్యవేక్షకులు నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా చిమ్మపూడి గ్రామం లో ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాజీనామాలు

ఖమ్మం( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ): ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం చిమ్మపూడి గ్రామంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాజీనామా చేసినారు.10 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన వాళ్లకి ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో న్యాయం చేయలేక పోతున్నామన్న భావనతో రాజీనామా చేసి చిమ్మపూడి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జోన బోయిన పాపయ్య కి రాజీనామా పత్రాన్ని అందించారు.కొత్తగా వచ్చిన ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో కాంగ్రెస్ వాళ్లకి అన్యాయం జరిగింది మొత్తం టిఆర్ఎస్ వాళ్లకి ఇచ్చినారని అధికారులు ఇందిరమ్మ కమిటీ కి సంబంధం లేకుండా వాళ్ళ సొంతంగా పేర్లు ఇచ్చినారు దాని ద్వారా గ్రామంలో పక్కా కాంగ్రెస్ వాళ్లకి న్యాయం చేయలేక పోయామని రాజీనామాలు సమర్పించారు.ఈ రాజీనామా చేసిన ఇందిరమ్మ కమిటీ సభ్యులలో షేక్ రహీం పాషా పరిమిశెట్టి నరేష్ లింగాల వెంకటరెడ్డి కన్నం నరేష్ షేక్ మీరాంబీ లు ఉన్నారు.

## జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ దరఖాస్తులకు ఆహ్వానం - డిఇఓ రమేష్ కుమార్



క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి: జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు-2025 సంవత్సరానికి అర్హత గల ఉపాధ్యాయులు దరఖాస్తులు చేసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని ప్రభుత్వ, ప్రాథమిక, ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ఎయిడెడ్ పాఠశాలల్లోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులుగా పనిచేస్తూ 10 సంవత్సరాల సర్వీసు పూర్తి అయిన ఆసక్తి గల ఉపాధ్యాయులు natio nalawardstoteachers.education.gov.in వెబ్సైట్ ద్వారా ఈ నెల 13వ తేదీలోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాల కోసం జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్ రావు 6302538858 నెంబర్ ను సంప్రదించొచ్చు లేదా వెబ్సైట్ ద్వారా చూసుకోవచ్చని, రిజిస్ట్రేషన్ చేసిన కాపీని డీఈఓ కార్యాలయంలో సమర్పించాలని పేర్కొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర దూదేకుల ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా బడే సాహెబ్

ఖమ్మం( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర నూర్ భాషా దూదేకుల ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా ఖమ్మం జిల్లా చింతకాని మండలం వందనం గ్రామానికి చెందిన షేక్ బడే సాహెబ్ ఎన్నికైనారు. ఖమ్మం లో దూదేకుల సంఘ కార్యాలయంలో జరిగిన రాష్ట్ర కోర్ కమిటీ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా ప్రస్తుత ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా ఉన్న షేక్ బడే సాహెబ్ ను కోర్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. దూదేకుల సంఘం బలోపేతంలో దివంగత మహనేత ఫకీర్ సాహెబ్ సేవలు గాలిబ్ సాహెబ్ సేవలు మరువలేనివని వారి ఆశయ సాధనకు అనుగుణంగా బడే సాహెబ్ పనిచేయాలని సభాధ్యక్షులుగా వ్యవహరించిన షేక్ సలీం కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ పుల్లా సాహెబ్ ఖమ్మం మార్కెట్ కమిటీ డైరెక్టర్ దూదేకుల సంఘ ఖమ్మం నగర అధ్యక్షులు షేక్ లతీఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ మీరా (గోపాలపురం) రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మహమ్మద్ అబ్దుల్ కలాం రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ అన్వర్ పాషా జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మీరా సాహెబ్ (కైకొండాయిగూడెం) జిల్లా ఉపాధ్యక్షులు షేక్ మౌలాలి జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి షేక్ ఉద్దండు సయ్యద్ జిల్లా నాయకులు అన్వర్ పాషా షేక్ సుల్తాన్ తదితరులు హాజరైనారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన షేక్ బడే సాహెబ్ మాట్లాడుతూ సంఘ బలోపేతం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ప్రభుత్వ నామినేటెడ్ పదవులలో దూదేకుల కులస్తులకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని హైదరాబాద్ మరియు ఖమ్మం లో దూదేకుల సంఘం భవనం నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు.



# జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని

ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు ఇరుగురాల భూమేశ్వర్ కార్మికులకు పిలుపునిచ్చారు....!



**జగిత్యాల జిల్లా బ్యూరో క్రైమ్ మిర్రర్:** పెగడపల్లి మండలంలో ఇరుగురాల భూమేశ్వర్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలు నిరసనగా కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాలు ఈ నెల 9న జరిగే సమ్మెను కార్మికులు కర్షకులు ప్రజలు దేశభక్తి సమయం విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం దేశంలో బడా పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తుందని దానిలో భాగంగానే పేద మధ్యతరగతి ప్రజలు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను పూర్తిగా నిర్వీర్యం చేసి నాలుగు లేబర్ కోడులుగా విభజించడానికి మేము తీవ్రంగా ఖండిస్తున్నాం ఇప్పటికే కార్మిక చట్టాలను కార్మికులకు పూర్తిస్థాయిలో ఉపయోగపడటం లేదు అనుకుంటే ఇప్పటికీ కార్పొరేట్ శక్తులకు ఎస్బిఐ లకు అనుకూలంగా చట్టాలను మారుస్తున్నారు ఎనిమిది గంటల పని విధానం సమ్మె చేసే హక్కు కనీస వేతన చట్టాలను హక్కులను కార్మికులు కోల్పోతే కార్మికులు తీవ్రంగా నష్టపోతారని ఇప్పటికే దేశ సహజ సంపదలను పూర్తిగా దేశంలోని కార్పొరేట్ శక్తులకు ధారథం చేశారని అదే క్రమంలో ఉద్యోగులను కార్మికులను దోపిడీ చేసే విధంగా కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ కార్మికులను గుర్తించి ప్రభుత్వం సమాన పనికి సమాన వేతనం 26000 ఇవ్వాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఫిక్స్ టర్మ్ ఆఫ్రిటీస్ థర్డ్ పార్టీ ట్రైనీలుగా పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని కనీస వేతన చట్టం 26000 అమలు చేయాలని పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని స్కీన్ వర్కర్స్ కి కనీస వేతనం ఈఎస్ఐ పిఎఫ్ గ్రాట్యుటి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని వ్యవసాయ ఉత్పత్తి దారులకు కనీస మద్దతు ధర ఇవ్వాలని ఉపాధి హామీ చట్టాన్ని పట్టణాలకు విస్తరించాలని సంవత్సరానికి ?200 రోజులు పని కల్పించాలని రోజు కూలి వేతనంగా 600 ఇవ్వాలని పలు కార్మిక సంఘాల డిమాండ్లు సాధించాలని సంకల్పంతో ఏఐటీయూసీ ఇతర సంఘాలతో ఐక్య పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐటిసి జిల్లా నాయకులు శనిగరపు ప్రవీణ్ ఏఐటియుసి మండల కన్వీనర్ రాచర్ల సురేష్ మండల నాయకులు గుర్ల శ్రీనివాస్ దీకొండ రవి సుంకే ప్రకాష్ సి పెల్లి బాబు లింగంపల్లి కొమురయ్య ఆత్మకు రాజేషులు పాల్గొన్నారు.

# జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం


ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు ఇరుగురాల భూమేశ్వర్ కార్మికులకు పిలుపునిచ్చారు....!



**జగిత్యాల జిల్లా బ్యూరో క్రైమ్ మిర్రర్:** పెగడపల్లి మండలంలో ఇరుగురాల భూమేశ్వర్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలు నిరసనగా కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాలు ఈ నెల 9న జరిగే సమ్మెను కార్మికులు కర్షకులు ప్రజలు దేశభక్తి సమయం విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం దేశంలో బడా పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తుందని దానిలో భాగంగానే పేద మధ్యతరగతి ప్రజలు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను పూర్తిగా నిర్వీర్యం చేసి నాలుగు లేబర్ కోడులుగా విభజించడానికి మేము తీవ్రంగా ఖండిస్తున్నాం ఇప్పటికే కార్మిక చట్టాలను కార్మికులకు పూర్తిస్థాయిలో ఉపయోగపడటం లేదు అనుకుంటే ఇప్పటికీ కార్పొరేట్ శక్తులకు ఎస్బిఐ లకు అనుకూలంగా చట్టాలను మారుస్తున్నారు ఎనిమిది గంటల పని విధానం సమ్మె చేసే హక్కు కనీస వేతన చట్టాలను హక్కులను కార్మికులు కోల్పోతే కార్మికులు తీవ్రంగా నష్టపోతారని ఇప్పటికే దేశ సహజ సంపదలను పూర్తిగా దేశంలోని కార్పొరేట్ శక్తులకు ధారథం చేశారని అదే క్రమంలో ఉద్యోగులను కార్మికులను దోపిడీ చేసే విధంగా కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ కార్మికులను గుర్తించి ప్రభుత్వం సమాన పనికి సమాన వేతనం 26000 ఇవ్వాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఫిక్స్ టర్మ్ ఆఫ్రిటీస్ థర్డ్ పార్టీ ట్రైనీలుగా పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని కనీస వేతన చట్టం 26000 అమలు చేయాలని పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని స్కీన్ వర్కర్స్ కి కనీస వేతనం ఈఎస్ఐ పిఎఫ్ గ్రాట్యుటి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని వ్యవసాయ ఉత్పత్తి దారులకు కనీస మద్దతు ధర ఇవ్వాలని ఉపాధి హామీ చట్టాన్ని పట్టణాలకు విస్తరించాలని సంవత్సరానికి ?200 రోజులు పని కల్పించాలని రోజు కూలి వేతనంగా 600 ఇవ్వాలని పలు కార్మిక సంఘాల డిమాండ్లు సాధించాలని సంకల్పంతో ఏఐటీయూసీ ఇతర సంఘాలతో ఐక్య పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐటిసి జిల్లా నాయకులు శనిగరపు ప్రవీణ్ ఏఐటియుసి మండల కన్వీనర్ రాచర్ల సురేష్ మండల నాయకులు గుర్ల శ్రీనివాస్ దీకొండ రవి సుంకే ప్రకాష్ సి పెల్లి బాబు లింగంపల్లి కొమురయ్య ఆత్మకు రాజేషులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల అవకతవకలపై చర్యలు తీసుకోవాలి

బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులు రాచకొండ గిరి



**సంస్థాన్ నారాయణపురం, జూలై 05(క్రైమ్ మిర్రర్):** ఇందిరమ్మ ఇళ్ల వ్యవహారంలో అవకతవకలు జరిగాయని తక్షణమే చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులు రాచకొండ గిరి ఆధ్వర్యంలో ఎంపీడీవో కు వినతిపత్రం అందజేశారు. ఇండ్ల పట్టా పంపిణీ లో ప్రభుత్వ అధికారులు చేయకుండా అధికార పార్టీ నాయకులు చేతికి ఎలా వెళ్లాయని మండిపడ్డారు. దీనికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సోమనబోయిన లింగస్వామి, పలిగొండ యాదయ్య, కొప్పు రామకృష్ణ, మందుగుల సాయి, చిలివేరు శేఖర్,గుండమల్ల రమేష్,కిరణ్ పాల్గొన్నారు




## సమస్యలకు నిలయం మైనార్టీ కాలనీ....

## అభివృద్ధి చేయని నాయకులు.... అధికారులు....

మైనార్టీ కాలనీవాసుల గోడు

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** అంతర్గత రోడ్లు లేక వీధి దీపాలు వెలుగక సైడ్ డ్రైన్ కంపుతో భరించలేకపోతున్నామని శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని మైనార్టీ కాలనీవాసులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. స్థానిక శంకర్పల్లి హెడ్ క్వార్టర్ సమీపంలోని మైనార్టీ కాలనీలో నివసిస్తున్న కాలనీవాసులకు ఇన్నేళ్లు అయినప్పటికీ సరైన అంతర్గత రోడ్లు లేక వీధిలైట్లు ఏర్పాటు లేక సరైన మురుగు కలువలు ఏర్పాటు చేయకపోవడంతో వ్యవస్థ అంతా అస్తవ్యస్తంగా మారిందని అక్కడి ప్రజలు వాపోతున్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలను ప్రభుత్వాలు విడుదల చేస్తున్నప్పటికీ ఈ కాలనీలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టు ఉందని వారు నిరసన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో మరీ ఘోరంగా పరిస్థితి దాపురించిందని కాసింతసేపు బయట కూర్చులేక పోతున్నామని బయట కంపు వాసన ఇంట్లో దోమల బెడదతో చాలా ఇబ్బంది పడుతున్నట్టు అక్కడి కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎలక్షన్లు వస్తే తప్ప మళ్ళీ మా ఇండ్ల వరకు ఇక్కడికి ఎవరూ రారని కనీసం నెల నెల జీతాలు తీసుకుంటున్న అధికారులు కూడా ఇక్కడికి రాకపోవడం విడ్డూరంగా ఉందని అక్కడి కాలనీవాసులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఇక్కడికి ఒకసారి సంబంధిత శాఖల అధికారులు కానీ మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ కమిషనర్ గాని సందర్శించి ప్రజల కష్టసుఖాలు తెలుసుకొని వాటిని తీర్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆ కాలనీ ప్రాంత నివాసి ప్రకాష్ విజ్ఞప్తి చేస్తున్నారు కాబట్టి వెంటనే ఉన్నత అధికారులు అలాగే చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి స్పందించి నిధుల విడుదల కోసం శ్రద్ధ చూపాలని కూడా వారు కోరుతున్నారు..





## తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

**భద్రాద్రి కొత్తగూడెం జులై 05:** తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. శుక్రవారం బిసి సంక్షేమ ఆధ్వర్యంలో ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ కొమురయ్య చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, విముక్తి పోరాటాన్ని చేసిన.ల్ మహనీయుడు కొమురయ్య అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం మాట వినపడగానే మొట్ట మొదట గుర్తుకొచ్చేది దొడ్డి కొమురయ్య పేరేనని ఆయన తెలిపారు. దొరల దురాగతాలను ఎదిరించిన గొప్ప వీరుడు దొడ్డి కొమురయ్య అని చెప్పారు. వరంగల్ జిల్లాలోని సాధారణ గొర్రె కాపరుల కుటుంబంలో జన్మించిన కొమురయ్య తెలంగాణ మహోన్నత ఉద్యమానికి ఆధ్యుడయ్యాడని అన్నారు .తెలంగాణ సాయుధ పోరాటంలో ముందుగా ప్రాణాలను త్యాగం చేసి ఉద్యమానికి ఊపిరి పోసాడని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, బీసీ సంక్షేమ అధికారిని ఇందిర, జిల్లా ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్, క్రీడల అధికారి పరంధామ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి అనంత రామకృష్ణ, కురుమ సంఘ సభ్యులు దూడల బుచ్చయ్య, లింగయ్య, రవికుమార్, చంద్రశేఖర్, దూడల కిరణ్, సుంక ప్రవీణ్, కోటిలింగం, సంపత్ కుమార్, కే రవి మరియు కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతలపై విద్యార్థులకు సామాజిక అవగాహన.

**కూకట్ పల్లి, జులై 05 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని మెరిడీయన్ స్కూల్ ఆధ్వర్యంలో ఆరోగ్యం, మొక్కల పెంపకం, రోడ్డు సేఫ్టీపై విద్యార్థులకు సామాజిక అవగాహన కోసం శనివారం పాఠశాల లోని విద్యార్థులకు, తల్లిదండ్రుల తో పాటు రన్ నిర్వహించారు. ఈ నేపథ్యంలో పిల్లలు, తల్లిదండ్రులు జుంబా డ్యాన్స్ లో పాల్గొన్నారు. రోడ్డు సేఫ్టీ పై పిల్లలు చేసిన నాటకం పలువురిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం మాట్లాడుతూ ఇలాంటి సోషల్ రెస్పాన్స్ కార్యక్రమాల ద్వారా పిల్లలు తల్లిదండ్రులు ఎంతో సంతోషంగా ఉంటూ వాటి ప్రాముఖ్యతను పదిమందికి గొప్పగా చెప్పగలుగుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులకు స్కూల్ యాజమాన్యం మొక్కలను పంపిణీ చేశారు.



## ధోబీఘాట్ కూల్చిన వారిపై కేసు నమోదు చేయాలని డిమాండ్:సాంబరాజు కుమార్

- తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి
- రజకులపై దాడులు , ఆస్తులపై కన్నేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**మేడ్చల్, జూలై 05(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న నాటి నుంచి రజకులపై దాడులు ,ధోభీఘాట్ల ఆక్రమణలు రోజురోజుకూ పెరుగుతున్నాయని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబరాజు కుమార్ ఆవేదన వ్యక్తంచేశారు. మేడ్చల్ జిల్లా జవహర్ నగర్ బాలాజీ నగర్ లో ఉన్న ధోభీఘాట్ ను తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబరాజు కుమార్ ధ్వంసమైన ధోభీఘాట్ కు శనివారం చేరుకొని పరిశీలించిన తర్వాత స్థానికులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు .సాంబరాజ్ కుమార్ మాట్లాడుతూ బాలాజీ నగర్ భూముల రేట్లు కోట్లలో పెరుగుతున్నందుకు కొందరి కన్ను రజకులు కులవృత్తి చేసుకునే ధోభీఘాట్ పై పడి బెదిరించి భయపెట్టి వినకపోతే దాడులవరకు దిగుతున్న సంఘటనలు రాష్ట్రంలో చ్చాలానే ఉన్నాయి. కానీ బాలాజీ నగర్ ధోభీఘాట్ విషయంలో పునరావృతం కాకుండా అధికారులు పోలీసులు ధోభీఘాట్ ధ్వంసం చేసిన వారిపై ఉక్కుపాదం మోపి కఠినంగా శిక్షించాలని సాంబరాజు కుమార్ అధికారులను కోరారు. బాలాజీ నగర్ ధోభీఘాట్లో పని చేసుకునే రజక కులవృత్తిదారులకు తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి అన్ని విధాలుగా అండగా



ఉంటుందని రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబరాజు కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యూత్ అధ్యక్షులు పొలస సాయికుమార్ , కాప్రా ఉపాధ్యక్షులు చీమల కొండూరు యాదగిరి ,యాదగిరి చింతల కృష్ణ మైలారం జనార్ధన్,గౌరవ అధ్యక్షులు కాసర్ల రాములు, అధ్యక్షులు రాగల బిక్షపతి, ప్రధాన కార్యదర్శి మంకయ్య, కోశాధికారి కే కనకయ్య, సంఘ సభ్యులు వైకుంఠం సామి ,యాదగిరి, భారతమ్మ ,రేణుక, పద్మ, లక్ష్మి, రాములు ,కనకయ్య, బాలమణి ,సతీష్ , భారతమ్మ తదితరులు పాల్గొన్నారు .

## సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సేవలు అభినందనీయం: సీనియర్ జడ్జీ శ్రీదేవి





**నియోజకవర్గంలో కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రతి పేదవాడికి అండగా ఉంటా...: సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి :** ఖర్చుతో కూడుకున్న కంటి వైద్య సేవలను పేద ప్రజలకు ఉచితంగా అందించడం అభినందనీయమని సీనియర్ జడ్జీ శ్రీదేవి అన్నారు. కల్వకుర్తి పట్టణంలో సి కె ఆర్ ఫంక్షన్ హాల్ లో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సోంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి శంకర్ నేత్రాలయ వారితో కలిసి ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శస్త్ర చికిత్స శిబిరం శనివారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ జడ్జి శ్రీదేవి, వైద్యులు డాక్టర్ దామోదర్ రెడ్డి హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. మొదటి రోజు 800 మందికి పైగా శిబిరానికి హాజరయ్యారు. 600 మందికిపైగా కంటి పరీక్షలు, 35 మంది పేషెంట్లను కంటి శుక్లాల సర్జరీలకి వైద్యులు ఎంపిక చేశారు. వీరిలో.300 పైగా ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీనియర్ జడ్జి శ్రీదేవి మాట్లాడుతూ... సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సేవలు అభినందనీయం అని, గత కొన్ని నెలలుగా ఎక్కడ చూసినా సుంకిరెడ్డి సామాజిక సేవలు గమనిస్తున్నానని, వారికి సమాజం పట్ల, ప్రజలకు ఏదో చెయ్యాలనే సేవా దృక్పథానికి అభినందిస్తున్నానని అన్నారు. సుంకిరెడ్డి లాగే ప్రతి ఒక్కరు సమాజం పట్ల ఎంతో కొంత సేవ దృక్పథాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. పేదలకు ఉచిత కంటి సర్జరీలు, అద్దాల పంపిణి వంటి వ్యయంతో కూడుకున్న సేవలను పేద ప్రజలకి అందిస్తున్నందుకు ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేంద్ర రెడ్డిని అభినందిస్తున్నట్లు చెప్పారు. డా.దామోదర్ రెడ్డి మాట్లాడుతూ... కల్వకుర్తి ప్రాంతంలో ఇంత గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టి, పేదలకు ఉచితంగా సర్జరీలు చేసి, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటున్నారని, వారి గొప్ప సేవలు కల్వకుర్తి ప్రజలకు అందిస్తున్నందుకు ఈ సందర్భంగా సుంకిరెడ్డి కి అభినందనలు తెలిపారు. ఇలాంటి మహోత్తర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆహ్వానించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. పేద ప్రజలు తమ తమ ఆర్థిక ఇబ్బందులు, పలు కారణాల వలన కంటి సమస్యలను నిర్లక్ష్యం చేస్తున్నారని, నియోజకవర్గంలో కంటి సమస్యతో ఇబ్బంది పడుతున్న ప్రతి పేదవాడికి తన వంతు ప్రయత్నంగా అండగా ఉండటానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టానని సెక్యూరిటీ రాఘవేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పవన్ కుమార్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బీస బాలరాజు, యువజన నాయకులు పర్యపాకుల రమేష్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# సామాజిక న్యాయం గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్ కు లేదు..

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** గొల్లపల్లి : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబెడ్కర్ ను అవమానించి ప్రజాస్వామ్యన్ని కాలరాసిన కాంగ్రెస్ పార్టీకి రాజ్యాంగం,సామాజిక న్యాయం గురించి మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్ కు లేదని కాంగ్రెస్ చేసిన దేశద్రోహపు చర్యలను ప్రజలకు తెలియజేస్తామని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ అన్నారు. గొల్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హిందువులు లేని కాశ్మీర్ ను తయారు చేసిందని ఈశాన్య భారతదేశంలో ఎనిమిది రాష్ట్రాల్లో హిందువులను మైనార్టీలుగా చేసి నిత్యం ఆశాంతికి దారి తీసిందన్నారు.370 ఆర్టికల్, 35(%ూ%) లాంటి అంశాలను రాజ్యాంగంలో పొందుపరిచలేదని అంబెడ్కర్ గారిని కేంద్ర మంత్రివర్గం నుండి తొలగించి 1962లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో అంబెడ్కర్ పై నెహ్రూ ఇంట్లో పనిమనిషిని పోటీకి దింపి దుష్ప్రచారం చేసి ఓడించిన కాంగ్రెస్ పార్టీకి జై భీమ్ అని ఉచ్చరించే నైతిక హక్కు లేదన్నారు.అంబెడ్కర్ రాసిన రాజ్యాంగాన్ని అత్యధిక సార్లు సవరించి 1975లో ఎమర్జెన్సీ విధించి క్యాబినెట్ ఆమోదం లేకుండానే రాజ్యాంగ పీఠికలో సోషలిజం, సెక్యులరిజం అనే పదాలను అడ్డదారిలో రాజ్యాంగంలో చేర్చి అంబెడ్కర్ ను అవమానించిన కాంగ్రెస్ పార్టీ బీజేపీని విమర్శించడం సిగ్గుచేటన్నారు. ఇందిరాగాంధీ హయాంలో పట్టుబడిన తొంభైమూడు వేల మంది పాక్ సైనికులను వదిలిపెట్టి జయించబడిన పాక్ ఆక్రమిత కాశ్మీర్ ను పాకిస్తాన్ కు బహుమతిగా ఇచ్చిందని 90వేల చ.కి.మీ. భూభాగంతో పాటు కైలాస మానస సరోవరంను చైనాకు అప్పగించిందని ఇవన్నీ మరచిపోయి పార్లమెంట్ సాక్షిగా రాహుల్ గాంధీ బిజెపి హయాంలో అరవైనాలుగు వేల చ.కి.మీ. చైనా ఆక్రమించిందని దుష్ప్రచారం చేసి దేశం పరువుతీస్తున్నాడని అన్నారు.జమ్మూ కాశ్మీర్ లో రోహింగ్యాలకు పునరావాసం కల్పించి బంగ్లాదేశ్ ముస్లింలను దేశంలోకి చొప్పించి ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతుందని అన్నారు. %చీ=జ% ని వ్యతిరేకించి రాత్రి రెండు గంటలకు సుప్రీంకోర్టు తలుపులు తెరిపించి శిక్ష పడిన దేశద్రోహులను రక్షించే ప్రయత్నం చేసింది కాంగ్రెస్ పార్టీ కాదా అని ప్రశ్నించారు. 2700 వందల మంది సిక్కులను ఊచకొత కోసి వందేమాతర గీతాన్ని జాతీయ గీతంగా ఆలపించకుండ చేసి 26/11 దాడుల



వెనుక హిందువుల హస్తం ఉందని చెప్పిన పార్టీ కాంగ్రెస్ అని 1966లో గోరక్షక ఉద్యమకారలైన సాధుసంతువులపై తుపాకీ గుళ్ల వర్షం కురిపించి వందలాది మంది పొట్టన పెట్టుకున్న కాంగ్రెస్ పార్టీకి జైబాపు అనే హక్కు లేదన్నారు. హజ్ యాత్రకు సబ్సిడీ ఇచ్చి అమర్ నాథ్ యాత్రకు పన్ను వేసింది కాంగ్రెస్ పార్టీ అని గుజరాత్ లో సర్దార్ పటేల్ సోమనాథ్ మందిరాన్ని నిర్మించుకున్నాడని విరోధించి ప్రారంభోత్సవానికి వెళ్లకుండ అప్పటి రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్ ను విరోధించిందని ఇంతటి నీచమైన చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బీజేపీని విమర్శించడం మానుకొని కాంగ్రెస్ చేసిన తప్పులకు దేశప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీకి అంబెడ్కర్ పట్ల గౌరవం ఉంటే 1993 లో భారతరత్న ప్రకటించి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. బీజేపీకి అంబెడ్కర్ పట్ల రాజ్యాంగం పట్ల గౌరవం ఉంది కాబట్టే పార్లమెంట్ సెంట్రల్ హాల్లో అంబెడ్కర్ చిత్రపటాన్ని ఆవిష్కరించి భారతరత్న ప్రధానం చేసి రాజ్యాంగ విలువలకు లోబడి నరేంద్ర మోడీ పరిపాలన కొనసాగిస్తూ ప్రజల మన్ననలు పొంది మూడవసారి అధికారంలోకి వచ్చిన విషయాన్ని కాంగ్రెస్ పార్టీ గుర్తెరగాలి అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తె 370 ఆర్టికల్,వక్ఫ్ బోర్డులను పునరుద్ధరిస్తామని చెప్పడం ప్రకటించడం సామాజిక న్యాయమా అని ప్రశ్నించారు. ఈసమావేశంలో బిజెపి మండల అధ్యక్షుడు చెవులమద్ది శేఖర్ మండల నాయకులు లక్కాకుల వెంకటేశ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు..

# కల్లుగీత కార్మికులకు ఎక్స్ గ్రేషియా అందించాలి

**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** గుండాల మండలంలోని రామారంలో గీత కార్మిక సమస్యల పరిష్కారం గురించి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొల్కపురి శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో తాడి చెట్ల పైనుండి పడి మరణించిన గీతా కార్మిక కుటుంబాలకు ప్రభుత్వం నుండి అందవలసిన 5 లక్షల ఎక్స్ గ్రేషియా గత సంవత్సరం జూలై 14 వ తారీకు లష్కర్ కూడా వేదికగా ఒక నెల రోజుల్లో పెండింగ్ ఎక్స్ గ్రేషియా ఇస్తామని మాట ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కానీ ఇంతవరకు ప్రభుత్వం నుంచి గీతా కార్మికులకు వచ్చే పెండింగ్ ఎక్స్ గ్రేషియా ఇవ్వలేదు రేపు తిరుమలగిరి జూలై 14 తారీకు జరిగే రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఐదు లక్షల ఇవ్వాలని ఇవ్వని ఎడల పెద్ద ఎత్తున రేవంత్ రెడ్డిని గౌడ కులస్తులు అందరం కలిసి అడ్డుకుంటామని అన్నారు ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు బెల్లంకొండ మల్లయ్య గౌడ్ దశరథ గౌడ్ బిసు రాములు స్వామి గౌడ్ నరసయ్య గౌడ్ తీగల సతీష్ గౌడ్ మల్లయ్య గౌడ్ వంగాల రమేష్ గౌడ్, రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు





# సుద్దాల గ్రామంలో ఘనంగా శనివారం మొహర్రం పండుగ పెద్ద శరగతి వేడుకలు.

**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా :** గుండాల మండలంలోని సుద్దాల గ్రామంలో శనివారం రోజున కులమతాలకు అతీతంగా సోదర భావంతో పండుగలు జరుపుకుందాం అని బత్తిని మహేష్ గౌడ్ పిలుపునిచ్చారు. మొహర్రం పండుగను పురస్కరించుకుని సుద్దాలలోని పీర్లకు ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహేష్ గౌడ్ మాట్లాడుతూ మనమందరం ఐక్యమత్యంగా కలిసిమెలిసి పండుగలు మరియు పర్వదినాలను వైభవంగా జరుపుకుందామని ఆయన చెప్పారు. త్యాగానికి ప్రతీక అయిన మొహర్రం వేడుకలను సుద్దాల గ్రామ ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. పీర్లను కాలనీలో ఊరేగించగా కుల మతాలకు అతీతంగా అందరూ పాల్గొని పూజించాలని అన్నారు.త్యాగానికి ధైర్యానికి అణిచివేతలకు వ్యతిరేకంగా ఉన్నత విలువలను చాటి చెప్పేదే మొహర్రం పండుగ అని హిందూ ముస్లింలు కలిసి జరుపుకునే మొహర్రం పండుగ ఎంతో విశిష్టత కలిగినదని అన్నారు. ముస్లింల పండుగ అనే కాకుండా మతసామరస్యాన్ని ప్రతిబింబించే వేడుకగా నిలుస్తుందని అన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# మహబూబ్ నగర్ లో టాస్క్15వ రీజినల్ సెంటర్ ప్రారంభోత్సవం

పాల్గొన్న టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** మహబూబ్ నగర్ నియోజకవర్గంలో తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ 15వ శిక్షణ కేంద్రం మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డితో కలిసి టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ... టాస్క్ 15వ రీజినల్ సెంటర్ మహబూబ్నగర్లో ఏర్పాటు చేయడం సంతోషకరమని, ఈ రీజినల్ సెంటర్ ద్వారా స్థానిక యువతకు వివిధ రంగాలలో వారికి కావాల్సిన నైపుణ్య తరగతులు నిర్వహించి, వారికి ఉపాధికి అవకాశాలు అందించాలనే ముఖ్య ఉద్దేశ్యంతో టాస్క్ పనిచేస్తుందని అన్నారు. టాస్క్ అనేది పరిశ్రమలు మరియు విద్యాసంస్థల మధ్య సంబంధాలను ఏర్పరచి, విద్యార్థులకు అందుకు తగ్గట్టుగా సిద్ధం చేస్తామని, టాస్క్ స్కిల్ సెంటర్ ద్వారా ముఖ్యంగా విద్యార్థులకు సాఫ్ట్ స్కిల్ ట్రైనింగ్, టెక్నికల్ ట్రైనింగ్, ఇండస్ట్రీ ఇంటరాక్షన్ లాంటి అంశాలపై తరగతులు నిర్వహించి, వారు ఎక్కువ ఉపాధిఅవకాశాలు పొందేలా కృషిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టాస్క్ సి.ఇ.ఓ శ్రీకాంత్ సిన్హా, రీజినల్ హెడ్ సవీన్ రెడ్డి, టాస్క్ ప్రతినిధుల బృందం, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా శుక్రవారం మీర్పేట్ కార్పొరేషన్ లోని చందనా చెరువు కట్టపై గల దొడ్డి కొమురయ్య విగ్రహానికి దొడ్డి కొమరయ్య కమిటీ అధ్యక్షులు సిద్ధల మహేష్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు, దొరల పెత్తందారీ విధానానికి వ్య తిరేకంగా పోరాడి అమరుడైన బహుజన బిడ్డ దొడ్డి కొమురయ్య అని ప్రశంసిమిస్తూ దొడ్డి కొమురయ్య ఆశయ సాధన కోసం పనిచేస్తామని నినాదాలు ఇస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ కార్పొరేటర్లు సిద్ధల లావణ్య బీరప్ప, సిద్ధల పద్మా అంజయ్య, సిద్ధల లార్డ్స్ బీరప్ప, సిద్ధల మౌనిక శ్రీశైలం, మాజీ వార్డ్ సభ్యులు సిద్ధల జంగయ్య, జిల్లెల్లగూడా కురుమ సంఘం షెల్వోజి బొడ్డు ధనరాజు, అచ్చిన అంజయ్య, చినింగి బాలరాజు, చినింగి రమేష్, అచ్చిన బాబు, అచ్చిన యాదగిరి, మేకల ప్రశాంత్, కర్రే వెంకటేష్, సిద్ధాల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు పాటుపడాలి





▫ హైదర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు

**కూకట్ పల్లి, జులై 05 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ రోడ్‌లో గల శ్రీ చైతన్య స్కూల్‌లో గ్రీన్ ఇండియా మిషన్‌లో భాగంగా "స్మార్ట్ లివింగ్ కార్యక్రమం" ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి హైదర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు ముఖ్య అతిథిగా హాజరై, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నార్నె శ్రీనివాస రావు విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పర్యావరణ పరిరక్షణ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, సుస్థిర జీవన విధానాలను అవలంబించాలని, పచ్చదనాన్ని పెంచడం ద్వారా భవిష్యత్ తరాలకు సురక్షితమైన పర్యావరణాన్ని అందించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని, పర్యావరణ సంరక్షణ పట్ల అవగాహన పెంచుకున్నారు. గ్రీన్ ఇండియా మిషన్ లక్ష్యాలైన అటవీ సంరక్షణ, జీవవైవిధ్యం, కార్బన్ సీక్వెస్ట్రేషన్‌ను, పర్యావరణ సమతుల్యతను సాధించడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని శ్రీనివాస రావు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఏజీఎం శ్రీనివాస రెడ్డి, ప్రిన్సిపాల్ సింధూష, స్కూల్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థులు, తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## బండి రమేష్ కృషి ఫలితం జేఎన్టీయూ కూడలిలో ఆకాశమార్గం

▫ కాంగ్రెస్ పార్టీ యువ నేత గాదె శివ చౌదరి

**కూకట్ పల్లి, జులై 05 (క్రైమ్ మిర్రర్) :** హైదరాబాద్ నగరంలో అత్యధిక జన రద్దీ ఉండే ప్రాంతాల్లో కెపిహెచ్బి, జేఎన్టీయూ కుడలి నిత్యం వేలాదిగా పాదచారుల అటు ఇటు దాటుతుంటారు. ఆకాశమార్గం పాదచారులకు పెద్ద ఊరట లభిస్తుంది. ఉప్పల్ జంక్షన్ మాదిరిగా ఇక్కడ కూడా అతిపెద్ద ఆకాశమార్గం హెచ్ఎండిఏ ఆధ్వర్యంలో యుఎమ్ టిపి ప్రణాళిక సిద్ధం అవుతుందని తద్వారా కెపిహెచ్బి మెట్రో స్టేషన్ – ప్రగతి నగర్ – జేఎన్టీయూ బస్ స్టేషన్ – లులు మాల్ వైపు పాదచారుల సులువుగా చేరుకునే అవకాశం ఉంటుంది. టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ కి, తెలంగాణ ప్రభుత్వానికి కూకట్ పల్లి, కెపిహెచ్బి ప్రజల తరఫున యువన్టేత గాదెటటట శివ చౌదరి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజావసరర్ధం ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్నానని గాదే శివ చౌదరి తెలిపారు.

## కాంట్రాక్టర్ ఫణీంద్ర ఇంటి ముందు నిరసన బావుటా

▫ బకాయిలు చెల్లించాలని నిరసన వ్యక్తం చేసిన నిర్మాణ కార్మికులు

**కూకట్ పల్లి, జులై 05 (క్రైమ్ మిర్రర్) :** తెల్లాపూర్‌లో ప్రముఖ నిర్మాణ సంస్థలో కాంట్రాక్టర్‌గా పనిచేస్తున్న ఫణీంద్ర చౌదరి ఇంటి ఎదుట శుక్రవారం నిర్మాణ కార్మికులు ధర్నాకు దిగారు. ఆల్విన్ కాలనీ ఈస్ట్ సాయినగర్‌లో ఉన్న ఫణీంద్ర నివాసం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో తమకు న్యాయం చేయాలని నిరసన వ్యక్తం చేశారు. ఎస్ ఎల్ పి ఎంటర్‌ప్రైజెస్ పేరిట రాజు అనే వ్యక్తి సబ్‌కాంట్రాక్టు తీసుకొని కోటి రూపాయల విలువైన పనులు చేసినట్టు తెలిపారు. అయితే కొంత మొత్తాన్ని చెల్లించినప్పటికీ, సుమారు 35 లక్షల వరకు బకాయిలు మిగిలినట్లు కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. గత నాలుగు సంవత్సరాలుగా డబ్బులు ఇవ్వకుండా "రేపు, మాపు" అంటూ కాలయాపన చేస్తుండటంతో న్యాయం కోసం వీరంతా రోడ్డెక్కారు. తాను చేసిన పనులకు సంబంధించిన బిల్లులు అన్ని చూపించినా ఫణీంద్ర నుంచి ఎటువంటి స్పందన రాలేదని రాజు అనే కాంట్రాక్టర్ ఆరోపించారు. కార్మికులు డబ్బుల కోసం నిత్యం తనను వేధిస్తున్నారనీ, ఫణీంద్ర తమతో ఒప్పందం లేదంటూ, చెల్లింపులు జరిపినట్లు రిజిస్టర్ బుక్కులు చూపిస్తూ తప్పుదారి పట్టిస్తున్నాడనీ తెలిపారు. ఈ సమస్యపై జగద్గిరిగుట్ట కొల్లూరు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు చేసినప్పటికీ ఫణీంద్ర పోలీసు స్టేషన్ల కు హాజరుకావడం లేదని వాపోయారు. అధికారులు స్పందించి బకాయిలు ఇప్పించి తమకు న్యాయం చేయాలని కోరారు.




## కుల మతాలకతీతంగా మొహరం పండుగను జరుపుకోవాలి

▫ ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్

**కూకట్ పల్లి, జులై 05 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శంషిగుడా లో ఉన్న దర్గాలో గౌస్ అశ్వర్యంలో నిర్వహించిన పీర్ల పండుగ ఉత్సవానికి డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై పీర్ల దేవుళ్ల ప్రతిమలను పూజించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉండే ముస్లింలందరూ రంజాన్, బక్రీద్ తర్వాత జరుపుకునే ముఖ్యమైన పండుగల్లో మొహర్రం(పీర్ల పండుగ) ఒకటి అని అన్నారు. డివిజన్ ప్రజలందరూ కులమతాలకి అతీతంగా అన్ని పండుగలు ఆనందంగా జరుపుకోవాలని తెలియచేసారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, ఇమ్రాన్, పద్మారావు, సుబాబా, కళ్యాణ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కాలనీ అభివృద్ధికి కృషి చేస్తాను : బోయపల్లి రాఘవేందర్ రెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** బడంగ్‌పేట్ మున్సిపాలిటీ 4వ డివిజన్‌లో గల శేషాద్రి నగర్ కాలనీ పార్క్ లో కాలనీ సభ్యులందరి సమక్షంలో సర్వసభ్య సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో ఏకగ్రీవంగా సోమయ్యని కాలనీ అధ్యక్షునిగా, రాజు నాయక్ని కాలనీ ఫౌండర్, గౌరవ అధ్యక్షునిగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సర్వసభ్య సమావేశానికి మహేశ్వరం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాఘవేందర్ రెడ్డి కాలనీ సమస్యలను అడిగి తెలుసుకుని, కాలనీలో పెండింగ్‌లో ఉన్న రోడ్ల పనులను త్వరలోనే పూర్తిచేస్తానని హామీ ఇచ్చారు.



## తెలంగాణ రాష్ట్ర నూతన జెన్ కో డైరెక్టర్ పిల్లి బాలరాజ్ కు పలువురి శుభాకాంక్షలు



▫ అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు

**బాలానగర్, జులై 05 (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర నూతన జెన్కో డైరెక్టర్ పిల్లి బాలరాజ్ ను అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కలిశారు. శనివారం ఇటీవల తెలంగాణా రాష్ట్ర జెన్కో డైరెక్టర్ గా పదవి భాద్యతలు చేపట్టిన పిల్లి బాలరాజ్ ను నగరంలో ఉన్న జెన్కో కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల భోకే తో శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ దళిత నాయకులు ఆర్.పి.ఐ తెలుగు రాష్ట్రాల కోఆర్డినేటర్ పద్మారావు, అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాడారం వినయ్ కుమార్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు కర్క నాగరాజు, రాష్ట్ర కార్యదర్శులు ప్రభుదాస్, అప్పలరాజు, పుణ్య భాను ప్రకాష్, రాందేవ్, మోహనకృష్ణ, జోసెఫ్, కర్క మహేష్ పాల్గొన్నారు.




# రాష్ట్ర సీపీఐ 4వ మహాసభలకు ఇంటింటికి విరాళాల సేకరణ

**సీపీఐ మండల కార్యదర్శి జి. కృష్ణ**


**బాలానగర్, జులై 05 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని మండల ప్రాంతంలోని వివిధ ప్రాంతాలలో ఇంటింటికి కార్యక్రమంలో భాగంగా విరాళాలను సేకరిస్తున్నామని సీపీఐ మండల కార్యదర్శి జి. కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సీపీఐ 4వ మహాసభలను ఆగష్టు 19 నుండి 22 వరకు మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారంలో నిర్వహిస్తున్నామని ఈ సభలకు రాష్ట్రంలోని అన్ని మండలాల నుండి ఎంపిక చేసిన 1000 మంది ప్రతినిధులు పాల్గొంటున్నారని కావున రాష్ట్ర మహాసభల విజయవంతం కొరకు ప్రతి ఒక్కరు సహకరించాల్సిందిగా కోరుతూ కూకట్ పల్లి మండల పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ లో ఇంటింటికి సీపీఐ కార్యక్రమం సీపీఐ మండల కార్యదర్శి జి. కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు మనోచారి, కె. నారాయణ, రాములు, చంద్రమ్మ, రాజు గౌడ్, ఉమారాణి, సరోజ, రిజ్వానా, నాగమణి, కళావతి తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర**

**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర సూచించారు. కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ఆదేశాల మేరకు 100 రోజుల ప్రణాళిక ఒక మార్పు అభివృద్ధి మలుపు కార్యక్రమంలో భాగంగా శనివారం 8వ డివిజన్‌లోని భవానీనగర్ కాలనీలో తడి, పొడి, హానికర చెత్తపై కాలనీ ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే అండర్ డ్రై నేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించి అవసరమైన సలహాలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ జి.యాదయ్య, ఏఈఈ వి.రాజ్‌కుమార్, జి.వెంకట్‌రెడ్డి, వార్డు ఆఫీసర్ గీత, బిల్ కలెక్టర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, శానిటరీ జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.



# రత్ననగర్‌లో నీటి సమస్య తీర్చాలని వినతిపత్రం అందజేత

**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని రత్ననగర్ కాలనీలో నెలకొన్న నీటి సమస్య తీర్చాలని కోరుతూ రత్న నగర్ కాలనీవాసులు శనివారం చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేశారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం, రత్ననగర్ కాలనీలో దాదాపు 400 ఇల్లు ఉన్నాయని, ప్రతి సంవత్సరం ఫిబ్రవరి నుండి జూన్ వరకు తీవ్ర నీటి సమస్య ఏర్పడుతుందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ వారు ప్రతి ఇంటికి ట్రాక్టర్ల ద్వారా వారానికి రెండు, మూడు సార్లు కేవలం మూడు నిమిషాలు చొప్పున నీరు పోసి గొంతు తడుపుతున్నారని తెలిపారు. దీంతో నీటి సమస్య తీరక ప్రజలు ట్యాంకర్ ల ద్వారా ఒక ట్యాంకర్ కు రూ.1000 వెచ్చించి నీటిని కొనుగోలు చేయవలసి వస్తుందని, ఆర్థికంగా అనేక ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని తెలిపారు. మిషన్ భగీరథ వారు పైపు లైన్ వేసి ట్రయల్ రన్ చేసి నీటి సరఫరాను మరిచారని తెలిపారు. ప్రతి గృహదారులు క్రమం తప్పకుండా ఇంటి పన్నులు చెల్లిస్తున్నా పాలకవర్గం మాత్రం నీటి సమస్యను తీర్చలేక



పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి రత్ననగర్ లో నెలకొన్న నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని మున్సిపల్ కమిషనర్ కు అందజేసిన వినతి పత్రంలో కాలనీవాసులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం యాదయ్య, కే శ్రీనివాసులు, ఏ నాగరాజు, సుదర్శన్, పి మల్లీశ్వరి, రజియా బేగం, బి భాస్కర్, సిహెచ్ శివ, సత్తయ్య, జంగయ్య, ఎం రూప, సుధాకర్, జ్యోతి, వసంత రెడ్డి, రత్న నగర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

# పిఎసిఎస్ బ్యాంకు అందించే రుణాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి

**కోదాడ జులై 05 ( క్రైమ్ మిర్రర్):** కోదాడ: మండల పరిధిలోని ఎర్రవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అందించే రుణాలను రైతులు లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎర్రవరం పిఏసియస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు శనివవారం ఎర్రవరం పిఏసిఎస్ బ్యాంకు నందు వ్యవసాయ సహకార సంఘం వ్యవసాయానికి అనుబంధంగా డైరీ ఫార్మ్ గొర్రెలు కొనుగోలు నిమిత్తం సహకార సంఘ రైతులకు రుణాలను సుమారుగా 10 లక్షల రూపాయలను చెక్కులను రైతులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అందించే రుణాలను సద్వినియోగం చేసుకొని వ్యవసాయం అనుబంధంగా గొర్రెల పెంపకం డైరీ ఫార్మ్ ని అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు అదే విధంగా తీసుకున్న



రుణాలను సకాలంలో చెల్లించి సంఘం అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సంఘ సభ్యులకు కోరినారు ఇ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్లు వల్లపు సుదర్శన్ ,సూరపల్లి మంగమ్మ, అన్నం రవీందర్ రెడ్డి, వెల్సమ్మ గుగులోతు రవి వాంకుడోత్ సైదా సంఘం కార్యదర్శి సంఘం రైతులు తదితరులు పాల్గొన్నారు



# హైదర్షాకోట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల ప్రారంభం

**గండిపేట్(క్రైం మిర్రర్):ఐ** బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హైదర్షాకోట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫ్రాంక్లీన్ టెంపుల్‌టన్, రౌండ్ టేబుల్ సంస్థ వారు నిర్మించిన నూతన అదనపు తరగతి గదుల ప్రాంభోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ప్రతినిధులు బ్రేన్ హేక్స్, నిర్మల, కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డిలు పాల్గొని ప్రారంభించారు. అలాగే హైదర్షాకోట్ ప్రాథమిక పాఠశాలలో ఇంతకు ముందు నిర్మించిన తరగతి గదులు కూడా సందర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు సంతోషిరాజిరెడ్డి, పుష్పశ్రీనివాస్‌రెడ్డి, గండిపేట మండల ఎంఈవో విజయ్‌కుమార్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు కవిత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సైదిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మంత్రి గడ్డం వివేక్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదు: బ్లాక్ కాంగ్రెస్ నాయకులు

**మందమర్రి టౌన్ జూలై 04 క్రైమ్ మిర్రర్:** గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ అవినీతికి ఆమడ దూరంలో ఉంటాడని తన హయాంలో అవినీతి జరగనివ్వడని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గద్ద రామచందర్ ఉడ్నాల కొమురయ్య శనివారం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి గడ్డం వివేక్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ అవాస్తవాలైన ఆరోపణలు చేస్తూ టిఆర్ఎస్ నాయకులు మాట్లాడితే ఊరుకునేది లేదు అని తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. టిఆర్ఎస్ నాయకులు ఆరోపించినట్లుగా మందమర్రి పట్టణంలో రైతులకు యూరియా కొరత లేదని ఫెర్టిలైజర్ షాపుల్లో నిల్వలు సరిపడా ఉన్నాయని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీల్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కొత్త రేషన్ కార్డులు ఏ ఒక్కరికి కూడా ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందని తెలిపారు. తొమ్మిది రోజుల్లో రాష్ట్రంలోని రైతులందరికీ ఎకరాలతో సంబంధం లేకుండా రైతు భరోసా పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇవన్నీ చూస్తూ కూడా గనుల శాఖ మంత్రి గడ్డం వెంకటస్వామిని ప్రభుత్వాన్ని విమర్శించడం టిఆర్ఎస్ పార్టీ వాళ్ళది అవగాహన లేమి తనమని ఇకముందు మంత్రి పై ఎలాంటి నిరూపించలేని ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కమల మనోహర్రావు, ఎక్స్ ఎంపీటీసీ రాజయ్య, దుర్గం కుమార్, ఎండి తాజ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రియుడి మోజులో పడి..
# భర్త గొంతు నులిమి హత్య

దుండిగల్, జూలై 5 : ప్రియుడి మోజులో పడి.. కట్టుకున్న భర్త గొంతు నులిమి హత్య చేసిందో భార్య. ఈ ఘటన బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల వివరాల ప్రకారం.. నారాయణపేట మండలం, కోటకొండకు చెందిన కంపిలి అంజిలప్ప (32)తో ధన్వాడ మండలం, రామకిష్టయ్యపల్లికి చెందిన రాధకు 11 ఏండ్ల కిందట వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. దంపతులు బతుకుదెరువు కోసం కొంతకాలం కిందట ముంబైకి వలస వెళ్లి కూలీ పనులు చేసేవారు.ఒఅక్కడే పనిచేస్తున్న ధన్వాడ మండలానికి చెందిన ఓ యువకుడితో రాధకు పరిచయం ఏర్పడింది. తరచూ ఇద్దరు ఫోన్లో మాట్లాడుకుంటుండడంతో విషయం తెలుసుకున్న భర్త అంజిలప్ప.. భార్యను మందలించాడు. రాధలో మార్పు రాకపోవడంతో ఇటీవల అక్కడి నుంచి హైదరాబాద్ నగరానికి చేరుకున్నారు. మణికొండలో కొన్నిరోజుల పాటు కూలీ పనులు చేసి..నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వజ్ర ప్రతీక్ అపార్ట్‌మెంట్‌లో నిర్మాణ కూలీలుగా పనిచేస్తూ అక్కడే గుడిసెల్లో ఉంటున్నారు. ఈ క్రమంలోనే గతనెల 22న అంజిలప్ప మద్యం తాగి ఇంటికొచ్చాడు. అందరి ముందే భార్యను తిట్టాడు. ఇద్దరి మధ్య గొడవ జరిగింది. లేబర్ కాంట్రాక్టర్.. దంపతులకు సర్ది చెప్పాడు. తాగిన మైకంలోనే అంజిలప్ప నిద్రలోకి జారుకోగా.. రాత్రి 11:30 గంటల ప్రాంతంలో రాధ తన భర్త ఛాతీపై కూర్చుని గొంతు నులిమి హత్య చేసింది. ఏమీ ఎరగనట్టు పక్కనే ఉన్న వేరేవారి గుడిసెలోకి వెళ్లి.. భర్త తనను తాగి ఇబ్బంది పెడుతున్నాడని చెప్పి అక్కడే నిద్రించింది. అనంతరం 23న తెల్లవారుజామున నిద్రలేచి గుడిసెలోకి వెళ్లిన రాధ తన భర్త అధికంగా మద్యం తాగి చనిపోయాడని రోదిస్తూ అందర్నీ నమ్మించడంతో పాటు మృతదేహాన్ని అంబులెన్స్‌లో కోటకొండకు తీసుకువెళ్లింది. అక్కడ అంతిమ సంస్కారానికి ముందు అంజిలప్ప గొంతుపై గాయాలను గుర్తించిన అతని సోదరుడు, కుటుంబసభ్యులు మృతిపై అనుమానాలు ఉన్నాయంటూ అదేరోజు నారాయణపేట రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు.. మృతదేహాన్ని జిల్లా ఆస్పత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం జీరో ఎఫ్ఐఆర్‌ను బాచుపల్లి పీఎస్‌కు బదిలీ చేశారు. రంగంలోకి దిగిన బాచుపల్లి పోలీసులు గతనెల 26న మృతుడి కుటుంబసభ్యులను విచారించడంతో పాటు ఈనెల 1న రాధను సైతం అదుపులోకి తీసుకొని విచారణ జరిపారు. నేరాన్ని రాధ అంగీకరించడంతో ఆమెను కోర్టులో ప్రవేశపెట్టిన అనంతరం రిమాండ్‌కు తరలించారు.





# సైబర్ హ్యాక్ ...

**క్రైమ్ మిర్రర్, ఆమనగల్లు :** తలుపులు బద్దలు కొట్టాల్సిన పని లేదు. గోడలకు కన్నం వేయాల్సిన అవసరం లేదు. సీసీ ఫుటేజీ భయం లేదు. కాలు బయట పెట్టకుండానే కావల్సినంత దోచుకునే వెసులుబాటు.. కాస్త కంప్యూటర్ పరిజ్ఞానం, మాటలతో బురిడీ కొట్టించే నైపుణ్యమే పెట్టుబడి. ఇవే సైబర్ నేరగాళ్లకు అస్త్రాలు.కొద్దిరోజులుగా వాట్సాప్ లోకి వందలాది మందికి జాతీయ బ్యాంకుల పేరుతో మోసపూరిత ఏపీకే ఫైల్స్, యాప్ లింక్‌లు... ది హ్యాకర్లు ఇటీవల బ్యాంకుల పేరిట ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారు.సైబర్ నేరగాళ్లు రోజుకో తరహాలో రెచ్చిపోతున్నారు. మొన్నటి వరకూ డెబిట్, క్రెడిట్ కార్డుల వివరాలు చోరీ చేసి, ఖాతాదారుల ప్రమేయం లేకుండానే డబ్బులు కాజేశారు. పిన్ నంబర్ కొట్టేసి బ్యాంకు ఖాతాల నుంచి డబ్బు కాజేయడం, ఫోన్ సిమ్ కార్డును స్వాప్ చేసి మన ఫోను అందాల్సిన సమాచారాన్ని వారు తీసుకుని డబ్బు కొల్లగొట్టేయడం చేసేవారు. ఈ నేరగాళ్లు ఇప్పుడు రూటు మార్చారు. సరికొత్త పంథాలో టెక్నాలజీని వాడుతూ లూటీకి పాల్పడుతున్నారు. తాజాగా ఎవరూ ఊహించని విధంగా ఫోన్లలో చొరబడుతున్నారు. ఏపీకే (ఆండ్రాయిడ్ అప్లికేషన్ ప్యాకేజీ) ఫైళ్లను వాట్సాప్ ద్వారా పంపి, తద్వారా మొబైల్ లో వ్యక్తిగత, బ్యాంకింగ్ వంటి సమాచారాన్ని తస్కరిస్తున్నారు. ఆపై ఖాతాల నుంచి డబ్బు కాజేస్తున్నారు. విషయం తెలియక చాలామంది ఈ ఫైళ్లపై క్లిక్ చేస్తున్నారు. ఫలితంగా ఫోన్ హ్యాకై నియంత్రణ మొత్తం సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళుతోంది. ఈ మోసాలపై ప్రజలకు అవగాహన లేకపోవడంతో వీటి బారిన పడుతున్నారు. ఈ మధ్యకాలంలో ఆమనగల్లు మండలంలో ఈ తరహా నేరాలు అధికంగానే సమోదవుతున్నాయి.

**రివార్డు పాయింట్లు, ఈకేవైసీ పేరుతో..**

వినియోగదారుల ఫోన్లలో సైబర్ నేరగాళ్లు మాల్వేర్ ను చొప్పించేందుకు ఏపీకే ఫైళ్లను రూపొందిస్తున్నారు. కొరియర్, సెమినార్ ఆహ్వానం, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రివార్డ్ పాయింట్స్, కెనరా బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈకేవైసీ అప్డేట్, ఫలానా గ్రూప్ లో చేరేందుకు ఆహ్వానం.. తదితర లింక్లను పంపుతున్నారు. ఇలా పంపించిన ఏపీకే ఫైళ్లను క్లిక్ చేస్తే వివరాలు వస్తాయని నమ్మిస్తారు. ఇవి అత్యవసరం అని, తప్పనిసరి అని ఒత్తిడి తెచ్చి, డౌన్లోడ్ చేయిస్తారు. వీటిని ఇన్స్టాల్ చేసుకోవడం వల్ల ఆ ఫోన్ హ్యాక్ అవ్వడమే కాకుండా దాని నియంత్రణ సైబర్ నేరగాళ్ల చేతికి వెళ్తుంది. మొబైల్లోని వ్యక్తిగత సమాచారం. పాస్వర్డ్, నంబర్లు, ఎస్ఎంఎస్లు, వంటివి అవతలి వ్యక్తులకు సులభంగా చేరతాయి. తద్వారా ఫోన్ నియంత్రణ పూర్తిగా హ్యాకర్ల చేతికి వెళుంది. అదే ఫోన్లోని వాట్సాప్ నుంచి వివిధ గ్రూపుల వ్యక్తులకు కూడా ఏపీకే ఫైళ్లను డౌన్లోడ్ చేసుకోమని పంపిస్తారు. పొరపాటున వీటిని డౌన్లోడ్ చేస్తేఖాతాలు లూటీ కావడం ఖాయం.

**అన్ లైన్ సేవలు వినియోగించడంలో జాగ్రత్తలు తప్పనిసరి**

ఖాతాదారులు సైబర్ మోసాలకు గురి కావద్దని, బ్యాంకు సిబ్బంది ఖాతాదారులకు ఫోన్ చేసి పిన్, ఓటీపీ నంబర్లు అడుగరని, అపరిచితులు ఎవరైనా అడిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ చెప్పవద్దన్నారు. కేవైసీ నిబంధనలు, డిజిటల్ లావాదేవీలు, మొబైల్ బ్యాంకింగ్, నెట్ బ్యాంకింగ్ లపై అవగాహన కల్పిస్తున్నమన్నారు . అన్ లైన్ సంబంధించి మోసాలు ఎర్పడినప్పుడు బ్యాంకు సిబ్బందిని నేరుగా కలిసి మీ సమస్యలను నిరువృత్తం చేసుకోవాలన్నారు. అన్ లైన్ లో ఓటిపి నెంబర్ ఇవ్వడం గాని ఖాతాదారులను ఇటువంటివి ఏమి చేయవద్దని, బ్యాంకు అధికారులు ఎప్పుడు కూడా ఖాతాకు సంబంధించినవి వివరాలను పోన్ లలో అడుగరన్నారు.బ్యాంకు ఆధ్వర్యంలో గ్రామాలలో సైబర్ మోసలపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు అన్ లైన్ సేవాలు వినియోగించడంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

**-బ్యాంకు మేనేజర్**

**అప్రమత్తంగా ఉండడమే మార్గం..**




సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కకుండా ఉండాలంటే చాలా అప్రమత్తంగా ఉండాలి. ఏపీకే ఫైళ్లు ఓపెన్ చేయకూడదు. అపరిచిత వ్యక్తులు పంపే మెసేజ్ లకు రెస్పాండ్ కాకూడదు. ఎట్టి పరిస్థితుల్లోనూ బ్యాంకు ఖాతాలు, ఆధార్ నంబర్ చెప్పకూడదు. బ్యాంకు అధికారులు, పోలీసులమని చెప్పినా నమ్మకూడదు. సైబర్ మోసాలపై ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నాం. కొత్త కొత్త రూపాల్లో సైబర్ నేరగాళ్లు టెక్నాలజీని వాడుకుని ప్రజల సొమ్మును దోచేస్తున్నారు

**- బి. వెంకటేష్, ఆమనగల్లు ఎస్ఐ**

# దేవుళ్ల చిత్రపటాల వెనుక గంజాయి..

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఎక్కడ దాచినా అబ్కారి అధికారులు పట్టుకుంటుండడంతో ఇక దేవుడే దిక్కనుకుని, పూజా మందిరంలోని దేవుళ్ల చిత్రపటాల వెనక గంజాయిని దాచిపెట్టిన ఒక ఘరానా పాతనేరస్తుడు అబ్కారీ పోలీసులకు అడ్డంగా దొరికిపోయాడు. తప్పు చేసినప్పుడు దేవుడు కూడా కాపాడలేడనుకుని, గత్యంతరం లేక చేసిన నేరాన్ని అంగీకరించిన ఘటన ధూల్‌పేటలో శనివారం చోటుచేసుకుంది. ఎస్‌టీఎఫ్ ఏఈఎస్, ఆపరేషన్ ధూల్‌పేట ఇన్‌చార్జి నంద్యాల అంజిరెడ్డి కథనం ప్రకారం%'%ధూల్‌పేట, ఇందిరానగర్ ప్రాంతానికి చెందిన రోహన్ సింగ్ పాత నేరస్తుడు. అయితే గత కొంత కాలంగా నిందితుడు ఒడిశా నుంచి గంజాయి తీసుకువచ్చి ధూల్‌పేటలో విక్రయిస్తున్నాడు. ఈ మేరకు పక్కా సమాచారం అందుకున్న అబ్కారి ఎస్‌టీఎఫ్ పోలీసులు శుక్రవారం రాత్రి రోహన్‌సింగ్ నివాసంపై దాడులు జరిపి, ఇల్లు మొత్తం సోదా చేశారు. కాని ఇంట్లో ఎక్కడ కూడా గంజాయి జాడ దొరకలేదు. దీంతో అనుమానం వచ్చిన ఎస్‌టీఎఫ్ బృందం నిందితుడి ఇంటిలోని పూజా మందిరాన్ని తనిఖీ చేయగా దేవుళ్ల చిత్రపటాల వెనక పేపర్లలో చుట్టిన గంజాయి కట్టలు బయటపడ్డాయి. దీంతో ఆశ్చర్యపోయిన పోలీసులు రోహన్‌సింగ్‌తో పాటు యశ్వంత్‌సింగ్‌ను అరెస్టు చేసి, పూజా మందిరంలో లభించిన 10.934కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. కాగా నిందితుడికి గంజాయి సరఫరా చేస్తున్న ఒరిశాకు చెందిన స్వప్న మండల్, రాజా వీర్ భక్రి, నగరానికి చెందిన రోహిత్‌లపై కూడా కేసులు నమోదు చేసినట్లు ఈఎస్ అంజిరెడ్డి తెలిపారు.